ే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ
స్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో
ంచడం లేదని ఆరోపించారు. రెండు రోజుల
తేందన్నారు. స్థానికంగా డ్రైనేజీ మ్యాన్‌హోల్
సులు ఎదుర్కోవడంతో పాటు రోగాల పాలవు
, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
11
హైదరాబాద్ । బుధవారం । 31 ఆగస్టు 2016



# అన్నదాత 'సుఖీభవ'

- నగరంలోని పలు ప్రాంతాల్లో నిత్యాన్నదానం
- దాతల సహకారంతో నిరాటంకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థ

చిక్కడపల్లి: పేదల ఆకలి తీర్చడానికి ఓ స్వచ్ఛంద సంస్థ నగరంలోని పలు ప్రాంతాల్లో అన్నదానం నిర్వహిస్తూ సేవానిరతిని చాటుకుంటోంది. పేదవారి ఆకలిని తీర్చడమే లక్ష్యంగా సంస్థ పలు కార్యక్రమాలు చేపడుతోంది. దీనిలో భాగంగా అన్నిదానాల్లోకెల్లా అన్నదానం గొప్పదనే నానుడిని అక్షరాలా నిజం చేయడానికి అన్నదానాన్ని ఎంచుకున్నారు.

గాంధీనగర్‌కు చెందిన సుధాకర్ తనకున్న చిన్నపాటి స్టేషనరీ షాప్‌ను నిర్వహించి తన కుటుంబాన్ని పోషించుకుంటూనే పేదలకు సేవ చేయాలని ఆలోచన చేశారు. పది సంవత్సరాలుగా పేదవారికి ప్రముఖుల పుట్టిన రోజు, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్నదానాలు చేస్తూ వస్తున్నారు. ఆరుగురు సభ్యులతో సుఖీభవ సంస్థను ప్రారంభించారు. సంస్థ తరపున అనేక ఆలయాలు, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, ఇందిరా పార్కు, గాంధీ ఆస్పత్రి వద్ద, అనేక సందర్భాలలో, అనేక ప్రదేశాల్లో అన్నదానాలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం 7.30 గంటలకు గాంధీ ఆస్పత్రి వద్ద 200 నుంచి 300 మంది రోగులతో పాటు వారి సహాయకులకు అన్నదానం చేస్తున్నారు.



అన్నదానం చేస్తున్న సుఖీభవ సభ్యులు

## దాతలు సహకరించాలి



నిత్యాన్నదాన కార్యక్రమానికి దాతలు ఉదారస్వభావంతో ముందుకు వచ్చి సహకరించాలి. రూ.5వేలు అందించిన వారి పేరుమీద ఒక రోజు గాంధీ ఆస్పత్రి లేదా వారు కోరిన ప్రదేశాల్లో పేదలకు అన్నదానం వారి చేతులమీదుగా జరిపిస్తాం. లేదంటే తోచినంత డబ్బు సహాయం చేసినా పేదలకు ఆహార ప్యాకెట్లు అదిస్తాం. పేషెంట్లకు పండ్లు, నిరుపేదలకు దుప్పట్లు పంచడం, మురికివాడల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం సంస్థ ధ్యేయం. ఎవరైనా సహాయం చేయదల్చుకుంటే 9492385240, 040-65946464 నెంబర్‌లకు ఫోన్ చేయవచ్చు.

– సుధాకర్, నిర్వాహకుడు

## సొంత ఖర్చులతో...

పేదలకు సహాయపడడమే లక్ష్యంగా ఈ కార్యక్ర మాన్ని సుధాకర్ సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు 200 నుంచి 300 మందికి అన్నదానం అంటే రోజు రూ.5 వేల ఖర్చు అవుతోంది. సుధాకర్ సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. కొంత మంది సూచన మేరకు గాంధీ ఆస్పత్రి వద్ద రోగులకు అన్నదానం చేస్తున్న సందర్భంలో అక్కడికి వచ్చే రోగుల సహాయకుల దీనస్థితిని చూసి చలించిపోయిన సుధాకర్ ఈ ఏడాది జూన్ 16న నిత్యాన్నదాన కార్యక్రమాన్ని వైద్య. ఆరోగ్యమంత్రి లక్ష్మారెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు.

ఆ రోజు నుంచి దాతలు ఎవరూ సహకరించకపోయినా ఆస్పత్రి యాజమాన్యం అనుమతి తీసుకుని ఆస్పత్రి ఆవరణ లోని ఆశ్రమంలో ఈ వితరణ చేస్తున్నారు.

నిత్యాన్న దానం కోసం గాంధీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో వంట సామాగ్రి, ఓ వ్యాన్ కొనుగోలు చేశారు. ఓ మనిషిని నియమించి వంట చేయించి వ్యాన్‌లో ఆస్పత్రికి తీసుకువెళ్తుంటారు.